క్లుప్తంగా

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న కేవీ నారాయణరావు

ఏలూరు (టూటౌన్): విద్యార్థులు వేసవిలో సమయం వృథా చేయకుండా విజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకునే దిశగా కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ నారాయణ రావు, ఏపీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అన్నారు. సోక్రెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ, సమ్మర్ క్యాంప్ విద్యార్థుల శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం స్థానిక పవరుపేటలోని అన్నే భవనంలో నిర్వహించారు. సభలో గుడిపాటి నరసింహారావు రిటైర్డ్ లెక్చరర్ పి అంజనేయులు, కేవీ నారాయణరావు, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ వై నిర్మల మాట్లాడుతూ ఇంగ్లీషు భాష, ఉపన్యాసం, సులభ గణితం, కంప్యూటర్ కోర్సులు రెగ్యులర్‌గా నిర్వహించడానికి కార్యక్రమం రూపొందిస్తామన్నారు. 15 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపులో విద్యార్థులు ఆసక్తిగా ఇంగ్లీష్ నేర్చుకున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

మృత్యుపాశాలు.. లో లెవెల్ కాజ్‌వేలు

- వర్షాలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన లో లెవెల్ కాజ్‌వేలు
- వంతెనలు నిర్మించాలని ప్రజల డిమాండ్

నూజివీడు మండలం దంతులవారిగూడెం-మర్రికుంట గ్రామాల మధ్య వరదలకు దెబ్బతిన్న చప్టా, తుక్కులూరు-కాస్త్రంపాడుల మధ్య ప్రమాదభరితంగా లో లెవెల్ కాజ్‌వే

నూజివీడు : నూజివీడు నియోజకవర్గంలోని పలు గ్రామాల పరిధిలో వాగులపై ఉన్న లోలెవెల్ కాజ్‌వేలు, చప్టా, కల్వర్టులు ప్రమాదభరితంగా తయారయ్యాయి. వర్షాకాలంలో వచ్చిన వరదలకు తోడు, తుఫాను ప్రభావానికి కురిసిన వర్షాలకు వాగులు పొంగడంతో వాటికి సమీపంలో రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న కల్వర్టులు, కాజ్‌వేల వద్ద మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. వీటికి ప్రధానంగా రెయిలింగ్స్ లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న ఆందోళన వాహనదారుల్లో వ్యక్తమవుతోంది. నూజివీడు మండలంలో రామిలేరు, ఊటవాగులు ప్రవహిస్తున్నందున వానాకాలంలోను, తుఫాన్ల సమయంలోను ఈ వాగులకు వరదనీరు పెద్ద ఎత్తున వస్తుంది. దీంతో ఈ వాగులపై ఉన్న రోడ్లపైకి పెద్ద ఎత్తున వరదనీరు ప్రవహించి రాకపోకలు పైతం స్తంభించిపోతాయి.

ఎటుచూసినా పొంచి ఉన్న ప్రమాదం

- రామిలేరుపై ఉన్న కల్వర్టులు, కాజ్‌వేలకు మరమ్మతులు చేయించాల్సి ఉంది.
- పోతులెడ్డిపల్లి రోడ్డులో నూజివీడు పట్టణ పరిధిలోని ఊటవాగుపై ఉన్న కాజ్‌వేకు గతంలోనే భారీ రంధ్రం పడగా తాత్కాలికంగా పూడ్చారు.
- అలాగే జంగంగూడెం, తుక్కులూరు, దేవరగుంట, మీర్జాపురం-కాట్రేనిపాడు, పోతులెడ్డిపల్లి-సింహాద్రిపురం మార్గంలో ఉన్న లోలెవెల్ కాజ్‌వేలు సైతం దెబ్బతినడమే కాకుండా రెయిలింగ్స్ లేవు. గతేడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు తుక్కులూరు వద్ద ఉన్న లోలెవెల్ కాజ్‌వేపై వరద ఉధృతంగా ప్రవహించడంతో ఆ ప్రవాహంలో యువతి వాగులోకి కొట్టుకుపోయి మరణించింది. అప్పట్లో ఈ కాజ్‌వేను జిల్లా కలెక్టర్ కే వెట్రిసెల్వీ పరిశీలించి ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడారు. వంతెన నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని సూచించినా ఇంత వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు.
- నూజివీడు మండలంలోని దంతులవారిగూడెం-మర్రికుంట గ్రామాల మధ్య ఊటవాగుపై చప్టా ఉండగా 2024 ఆగస్టు 31న వచ్చిన వరద ఉధృతికి చప్టా అంతా కొట్టుకుపోయింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించడానికి రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తూ స్థానికులు కిందపడి గాయాలపాలవుతున్నారు.
- ఆగిరిపల్లి మండలంలో నూగొండపల్లి వద్ద ప్రవహించే కుంపిణీపై వాగుపై ఉన్న వంతెనకు రెయిలింగ్స్ లేక ప్రమాదభరితంగా ఉంది. ఈ వాగుకు వరద ఎక్కువగా వస్తుంది. ఈ వంతెనపై గతంలో రెండుసార్లు మనుషులు కొట్టుకుపోయిన సంఘటనలు సైతం చోటుచేసుకున్నాయి.
- తోటపల్లి-చిన్నాగిరిపల్లి మధ్య ఉన్న లోలెవెల్ కాజ్‌వే సైతం ప్రమాదభరితంగా ఉంది. ఇక్కడకూడా గతంలో వరద వచ్చినప్పుడు వ్యక్తి గల్లంతై మృతదేహం కూడా దొరకలేదు.

మంత్రిగారు పట్టించుకోరు

నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ చిన్న చిన్న పనులు కూడా పూర్తికాకపోవడంపై ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. లోలెవెల్ కాజ్‌వేలు, చప్టాలు ప్రమాదభరితంగా మారినా వాటి మరమ్మతులకు ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి ప్రమాదభరితంగా ఉన్న లోలెవెల్ కాజ్‌వేలను, చప్టాలను, కల్వర్టులకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వంతెనలు నిర్మించాలి

రామిలేరులో వరద ప్రవాహం అత్యంత వేగంగా ఉంటుంది. వరదలు వచ్చేటప్పుడు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఎవరైనా కాజ్‌వేలు, చప్టాలు దాటడానికి ప్రయత్నిస్తే వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. గతేడాది సెప్టెంబరులో వచ్చిన వరదకు తుక్కులూరుకు చెందిన యువతి వరదలో కొట్టుకుపోయి మృతిచెందింది. ప్రమాదభరితంగా ఉన్న కాజ్‌వేల స్థానంలో ప్రభుత్వం వెంటనే వంతెనల నిర్మాణం చేపట్టాలి.

– పాలడుగు విజయ్‌కుమార్,
వైఎస్సార్‌సీపీ నాయకుడు, తుక్కులూరు

రైతులకు విశేష సేవలు

కార్యక్రమంలో ఆర్ఎం వెంకటేశ్వరరావు, జీఎం వివేకానంద తదితరులు

తాడేపల్లిగూడెం: రైతులకు, స్వయం సహాయక బృందాలకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశేష సేవలందిస్తోందని రీజినల్ మేనేజర్ ఈ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని కల్యాణ మండపంలో బ్యాంక్ అగ్రికల్చరల్ మెగా ఆవుట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహించింది. ఆర్ఎం మాట్లాడుతూ విజయవాడ రీజియన్‌లో ఈ ప్రోగ్రాం కింద రూ.125 కోట్లు మంజూరు చేయగా, పశ్చిమ రీజియన్‌లో తాడేపల్లిగూడెం, తణుకు, అర్జవరం, భీమవరం, పైడివర్రు, చినసింధ్రకొలను, జంగారెడ్డిగూడెం, ఏలూరు బ్రాంచిలలో ఇతోధికంగా రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. రైతులకు, డ్వాక్రా సంఘాలకు బ్యాంకు అందించే సేవల గురించి ఆయన వివరించారు. మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. బ్యాంక్ మేనేజర్ తోట వివేకానంద, సీనియర్ మేనేజర్ నరేష్, ఏబీఎం బాలరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన షెడ్యూల్ మార్పు

సిద్ధాంతంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టరు

పెనుగొండ: ఈ నెల 9న సిద్ధాంతంలో జరగనున్న సీఎం పర్యటనను ఒకరోజు ముందుకు అంటే 8వ తేదీకి మార్పు చేసినట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శనివారం విలేకరులకు తెలిపారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి కలెక్టరు చదలవాడ నాగరాణి పర్యవేక్షించారు. సీఎం చేతులమీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందించే రైతులకు ముందుగా సమాచారం అందించాలన్నారు. సభకు వచ్చే రైతులు, ప్రజలకు తాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. సమీక్షలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జేసీ టి రాహుల్‌కుమార్ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, కే ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు 8 ప్రాజెక్టుల ఎంపిక

ఏలూరు (ఆర్ఆర్‌పేట): 2023-24 సంవత్సరం ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల నామినేషన్‌కి సంబంధించి ఏలూరు జిల్లా నుంచి 8 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం .వెంకట లక్ష్మమ్మ, జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 75 ప్రాజెక్టులు ఆప్షన్ అప్‌గ్రేడ్ ఆన్‌లైన్‌లో పరీక్షించి 8 ప్రాజెక్టులు ఎంపిక చేశామన్నారు. న్యాయనిర్ణేతలుగా ఎం.లావణ్య, ఎం. శ్రీనివాస్, పారుల్ సింగ్ వ్యవహరించారు. రాష్ట్రస్థాయి పోటీలు జరిగే తేదీ, వేదిక త్వరలో తెలియజేస్తారు.

పేకాట శిబిరంపై మెరుపు దాడి

మునునూరు: వలసపల్లిలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు శనివారం సాయంత్రం మెరుపు దాడి చేశారు. దాడుల్లో 8 మందిని అదుపులోకి తీసుకుని 4 బైక్‌లు, 8 ఫోన్లు, రూ.14,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.చిరంజీవి తెలిపారు. నిందితులను సోమవారం నూజివీడు కోర్టుకు తరలించనున్నట్లు చెప్పారు.

తేతలి గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

- రూ.10 లక్షల ఆస్తి నష్టం
- రెండు ఫైర్ ఇంజన్‌లతో మంటలు అదుపు

తేతలిలో అగ్నికి ఆహుతైన గోడౌన్

తణుకు అర్బన్ : తణుకు మండలం తేతలి ఇండస్ట్రియల్ ఏరియాలో శుక్రవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తేతలి - సత్యవాడ రోడ్డులోని సూర్యప్రభ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని గోడౌన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో తణుకు ఫైర్ ఆఫీసర్ అజయకుమార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటల తీవ్రత పెరుగుతుండడంతో అత్యవసరంగా అత్తిలికి చెందిన మరో అగ్నిమాపక వాహనాన్ని రప్పించగా సుమారు 5 గంటల పాటు శ్రమించి చివరకు మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో గోడౌన్‌లో ఉన్న నెయ్యి నిల్వలతోపాటు ప్యాకింగ్ మెటీరియల్, విలువైన సామాగ్రితో పాటు ఒక కారు, బుల్లెట్ అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో గోడౌన్ కూలిపోగా ఆస్తి నష్టం సుమారు రూ.10 లక్షలు ఉంటుందని అగ్నిమాపక అధికారి ఐ.అజయ్‌కుమార్ తెలిపారు. తణుకు రూరల్ సీఐ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎస్సై జానా నరేష్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కేదారిశెట్టి సుధ పేరుతో ఉన్న గోడౌన్‌లో మానేపల్లి వెంకట రామగోపాల్‌కు చెందిన నెయ్యి, ఇతర సామాగ్రి ఉన్నట్లుగా అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు. అయితే అగ్నిప్రమాదం చోటుచేసుకున్న గోడౌన్‌కు ఎటువంటి అనుమతులు లేవని, వాస్తవానికి విరుద్ధంగా మరొక పేరుతో ఈ గోడౌన్ నడుస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఏడాది కాలంలో మార్కెటింగ్ సొసైటీ అభివృద్ధి

మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): గత ఏడాది కాలంలో ఏలూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీని ఎంతో అభివృద్ధి చేశామని డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లాలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నరసాపురం, ఉండి, భీమడోలు, కొయ్యలగూడెం, టి.నరసాపురంలలో నూతనంగా పరువుల డిపోలు ప్రారంభించి ఆ ప్రాంత రైతులకు కూడా ఎంఆర్‌పీ కంటే తక్కువ ధరలకే ఎరువులు అందించే ఏర్పాటు చేశామన్నారు. అలాగే సీతానగరంలో మరో ఎరువుల డిపోను ప్రారంభించడానికి జనరల్ మండలాలకు రెండు డిపోలు చొప్పున ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తక్కువ ధరలకే మందులు విక్రయించడానికి జనరల్ మండలాలకు రెండు చొప్పున నిర్వహిస్తున్నామని, కొత్తగా మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలకు తక్కువ ధరలకే నిత్యావసర వస్తువులు అందించడానికి ఏలూరులో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌కు విశేష ఆదరణ లభిస్తోందని, దీంతో ఏలూరులోనే సత్రంపాడు, నిడదవోలు, భీమవరంలలో కూడా సూపర్ మార్కెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే డీసీఎంఎస్‌లో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న 8 మంది ఉద్యోగులను రెగ్యులర్ చేశామని, కొత్తగా మరో 15 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. రానున్న రోజుల్లో డీసీఎంఎస్ ద్వారా జిల్లాలోని రైతులకు సామాన్య, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించామన్నారు.

సీలేరు నదిలో పడి విద్యుత్ ఉద్యోగి మృతి

ఆనంద్ (ఫైల్)

చింతూరు: సీలేరు నదిలో పడి ఓ విద్యుత్ శాఖ ఉద్యోగి మృతి చెందాడు. పోలవరం జిల్లా చింతూరు మండలం కర్లేరు వద్ద శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఏలూరు జిల్లా బొమ్మిడికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 13 మంది విహారయాత్ర నిమిత్తం చింతూరు ప్రాంతానికి వచ్చారు. ఇక్కడి కర్లేరు సమీపంలోని సీలేరు నది వద్దకు వెళ్లారు. ఇందులో కొందరుస్నానానికి నదిలోకి దిగగా, తేజ అనే బాలుడు ప్రమాదవశాత్తూ నీటిలో కొట్టుకుపోతున్న క్రమంలో సబ్బవరపు ఆనంద్ (37) అతడిని కాపాడేందుకు ప్రయత్నించాడు. ఈ లోపు ఒడ్డున ఉన్నవారు కేకలు వేయడంతో స్థానికులు నదిలోకి దూకి తేజను రక్షించారు. అనంతరం ఆనంద్‌ను కూడా రక్షించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో నీటిలో గల్లంతు కాగా, కొంతసేపటికి సమీపంలోని నది వద్ద పొదల్లో అతని మృతదేహం లభ్యమైంది. మృతుడు విద్యుత్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న చింతూరు ఎస్సై సంతోష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొయ్యలగూడెంలో అగ్నిప్రమాదం

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సామాగ్రి

కొయ్యలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట షేక్ ఇస్మాయిలకు చెందిన ఇంటిలో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికుల సమాచారం మేరకు జంగారెడ్డిగూడెం నుంచి అగ్ని మాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే సుమారు రూ.30 వేల నగదుతో పాటు మొత్తం గృహోపకరణాలు కాలి బూడిదయ్యాయని బాధితులు వాపోయారు. విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం సంభవించిందని చెబుతున్నారు. ఇంట్లో మంటలు చెలరేగిన సమయంలో తాము గాఢనిద్రలో ఉన్నామని, ఆ సమయంలో తాము పెంచుకుంటున్న కుక్క అరిచి తమను మేల్కొలపడంతో ప్రాణాలతో బయటపడ్డామని షేక్ ఇస్మాయిల్ చెప్పాడు. ప్రభుత్వం ద్వారా బాధితులకి రావలసిన ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ పేర్కొన్నారు.

కేవీకేలో వరి విత్తనాలు

ఉండి: మండలంలోని ఎన్నార్పీ అగ్రహారంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సార్వాకు అనువైన వరి విత్తనాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నట్లు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ మల్లిఖార్జునరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1318, ఎంటీయూ 1293 విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విత్తనాలు కిలో రూ.42 కాగా 25 కేజీల బస్తా రూ.1,050 ఖరీదు అని తెలిపారు. అలాగే ఎంటీయూ 1282 రిలీజ్ కల్చర్ విత్తనాలు కేజీ రూ.50 కాగా 25 కేజీల బస్తా రూ.1,250గా ఉండన్నారు. విత్తనాలు కావలసిన రైతులు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్‌ను 99896 23823 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 79951 98451

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకంగల నేనుకింద వివరించిన స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నాను. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత(లు) : శ్రీ పులిదిండి నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ వీరన్న, ఇ.నెం.13-80, రామాలయం వీధి, గవర్రపుమెంట్ బోయ్స్ హైస్కూల్ దగ్గర, ఉండ్రాజవరం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534216. డిమాండ్ నోటీసు తేదీ: 09-10-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.09-10-2024 నాటికి రూ.33,46,992/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-05-2026 నాటికి రూ.44,20,195/- + తేది.31.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
స్థిరాస్తుల వివరములు:
పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం గ్రామ పంచాయితీ వద్ద డి.నెం.13-80, ఆర్.ఎస్.నెం.199/8 లోని 192 చదరగుల స్థల విస్తీర్ణంలో గల ఆర్సీసి రూఫ్ డి + 2 నివాస భవనం యావత్తు ఆస్తి తణుకు ఎస్ఆర్‌ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5333/2005, తేది.31.08.2005 ప్రకారం శ్రీ పులిదిండి నాగేశ్వరరావు, తండ్రి : వీరన్న గారి పేరున కలదు.
సరిహద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: గుమ్మపు కొండయ్య గారి ఇల్లు - 27 అంటు, పడమర : కాటికి ఆనందరావు గారి ఇల్లు - 39.10 అంటు, ఉత్తరం: పంచాయితీ సిమెంట్ రోడ్డు - 54.3 అంటు, దక్షిణం : మేనమామ పెద్దలు గారి ఇల్లు - 48.9 అంటు.
తెలిసిన ఇంబరెన్సులు : బ్యాంకుకు కాకుండా పెట్టిన అప్పులు, తనఖాలు బ్యాంకు అనుమతి తీసుకోకుండానే రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.11403/2024 ద్వారా సదరు ఆస్తిని మీరాబాయి పిట్టీ అంబాజీ & జనపిట్టి పిట్టీ అంబాజీ & జనపిట్టి పిట్టీ కిశోరాలు గారికి విక్రయించారు. ఆ తర్వాత ఈ మూడవ పార్టీ కిశోరాలు పార్టీలు కొనుగోలు చేసిన ఇంటిని మరియు తనఖాలను మెస్సర్స్ శ్రీరామ ఫైనాన్స్ లిమిటెడ్, రాజేష్‌గుగలియాకు అనుమతించగా ఎడిఎస్ నెం.13217/2024 ద్వారా ఎడిఎస్ ని స్వీకరించారు.
రిజర్వు ధర : రూ.48,87,000/- ధరావత్తు : రూ.4,88,700/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఇ-వేలం తేదీ : 23-06-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 08-06-2026 నుండి 22-06-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, బ్యాంకు, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఏవన్‌టెక్ అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టబద్ధమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీన PSB Alliance యొక్క పోర్టల్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇఎమ్‌డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక -2: అరాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నటో నగదు మొత్తంపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సవరించిన విడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని నగదు మొత్తమును అరాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు నగదు ఒకేజమలో TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 30-05-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 79951 98451.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తెలిపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకంగల నాచుదగ్గర్యతకంగా స్వాధీనం చేసుకున్నాను. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీతలు : 1) M/s శ్రీ వర్షిత బ్రిడర్, ప్రొప్రయిటర్: శ్రీ ఇంటి వీర వెంకట నాగరాజా, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం. 1-24, రెయిన్స్ సెట్లెల్ బంక్ ప్రక్కన, మెయిన్ రోడ్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. 2) శ్రీ ఇంటి వీర వెంకట నాగరాజా, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, M/s శ్రీ వర్షిత బ్రిడర్ యొక్క ప్రొప్రయిట